766) రామక్రియ / నాదనామక్రియ

ప॥ హరి హరియని వెరగందుటగాక । సిరివర మాకు బుద్ధి చెప్పగదవయ్యా ॥

చ॥ పాపపుకొంపలో వారు పంచమహాపాతకులు । కాపులకు పదుగురు కర్త లందరు ।
తాపికాండ్లారుగురు ధర్మాసనమువారు । చాపలమే పనులెట్టు జరిగీనయ్యా ॥

చ॥ పలుకంతలచేను బండవెవసాయము । బలిమి దొక్కి గుంటిపసురము ।
తెలవరులు ముగురు తగువాదు లేబైయారు । వొలసి అనాజ్ఞ కింద జోటేదయా ॥

చ॥ బూతాల పొంగటికే పొడమినపంటలెల్లా । కోతవేత చూచుకొని కోరు కొటారు ।
యీతల శ్రీవేంకటేశ యిన్ని విచారించి నీ- । చేతే నిలిపితి వికజెప్పేదేటిదయ్యా ॥